# సమాజానికి తమ వంతు సేవ చేయాలన్న ఆలోచన అభినందనీయం



యాడికి, మార్చి18 (అనంత ప్రభ)
సమాజానికి తమ వంతు సేవ చేయాలన్న ఆలోచన అభినందనీయమని పీపుల్స్ హ్యూమన్ రైట్స్ జిల్లా సెక్రెటరీ గుండా నారాయణస్వామి అన్నారు. మంగళవారం ప్రపంచ సామాజిక సేవా దినోత్సవం సందర్భంగా యాడికి లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి జూటూరు అబ్దుల్ రజాక్ ను పీపుల్స్ హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్ నాగేంద్ర ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు విశ్వనాథ్ సూచనలతో పీపుల్స్ హ్యూమన్ రైట్స్ సభ్యుల ఆధ్వర్యంలో శాలువా, ఖాదీమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుండా నారాయణస్వామి మాట్లాడుతూ సేవ చేయడానికి ఎటువంటి అర్హతలు లేవు, దయతో నిండిన హృదయం మాత్రమే అవసరమని, సమాజంలో విభిన్న అవసరాలు ఉన్న ప్రజలను గుర్తించి వారికి స్వచ్ఛంద సంస్థలు అండగా నిలుస్తుండడం హర్షనీయమని, ఇలాంటి సేవలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ హ్యూమన్ రైట్స్ జాయింట్ సెక్రటరీ కుండా లక్ష్మీనారాయణ, తాడిపత్రి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మార్కె మురళి, సెక్రటరీ చింతా తిరుమలేష్, జాయింట్ సెక్రెటరీ మూలింటి శివప్రసాద్, లింగం చంద్రశేఖర్, గుండా ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ



యాడికి, మార్చి18 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మండల కన్వీనర్ గొర్తి నాయుడు ప్రారంభించారు. తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాలతో యాడికి మండలంలోని ఆయా వార్డుల బూతు ఏజెంట్లకు టిడిపి సభ్యత్వ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా రుద్రమ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉంటే ప్రతి కార్యకర్తకు ధైర్యము భరోసా ఉంటుందన్నారు, ప్రమాద బీమా కింద ఐదు లక్షలు వర్తిస్తుందని, సభ్యత్వ నమోదును ఆన్లైన్లో నమోదు చేసుకోవడానికి మరో రెండు నెలల సమయం పొడిగించారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహ చౌదరి, తాంద్ర విక్రమ్, చాంద్ భాషా, పామిశెట్టి గోపి తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# విశాలాక్షి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవా వేత్తకు ఘన సన్మానం



యాడికి, మార్చి18 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని విశాలాక్షి ఖాదీ కార్యాలయంలో విశాలాక్షి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవావేత్త జూటూరు అబ్దుల్ రజాక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జూటూరు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ విశాలాక్షి సేవా ట్రస్ట్ సేవలు మరింత విస్తృతం చేసి నిరుపేదలకు అందే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం విశాలాక్షి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు భరత్ కుమార్, ఉపాధ్యక్షుడు పి. శివకుమార్ జూటూరు అబ్దుల్ రజాక్ ను శాలువా, ఖాదీ మాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుండా నారాయణస్వామి, గంగిరెడ్డి, లక్ష్మయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ చేసిన రేషన్ బియ్యం పట్టివేత



యాడికి, మార్చి18 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరికి రాబడిన సమాచారం మేరకు, యాడికి యు పి ఎస్ సి.ఐ ఎం.ఈరన్న ఉత్తర్వుల మేరకు యాడికి యు.పి.ఎస్, ఎస్సై ఎం.వి.రమణయ్య, పౌర సరఫరాల ఉప తహశీల్దార్, వార్డు రెవిన్యూ సెక్రటరీ, పంచాయితీ అధికారులతో యాడికి మండల పరిధిలోని పెద్దపేట గ్రామ సమీపములోని రైస్ మిల్లు పై రైడ్ చేసి, కె.ఎ 28 ఎ.ఎ 8998 అను నెంబర్ గల కంటైనర్ లారీలో నిల్వ ఉంచిన 1000 ప్లాస్టిక్ బ్యాగులతో పాటు లారీ పక్కనే ఉన్న 175 ప్లాస్టిక్ బ్యాగులు పోలీస్ చేసిన చౌక బియ్యాన్ని సీజ్ చేసి లారీ డ్రైవరు సంజీవకుమార్ సిద్దప్ప వడియార్, రైస్ మిల్ యజమాని బండిమేకల బలరాముడుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.వి.రమణయ్య తెలిపారు.




# శ్రీ సంగమేశ్వర స్వామి రథ నిర్మాణానికి 25116 రూ లు విరాళాన్ని అందజేసిన ఆమిద్యాల రాము



కూడేరు, మార్చి18 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి వారి పురాతన రథోత్సవం ఇటీవల శిథిలావస్థకు చేరుకోవడంతో కూడేరు స్థానిక గ్రామ పెద్దలు ఏప్రిల్ లో జరుగు బ్రహ్మోత్సవాలకు నూతన రథాన్ని నిర్మించడానికి సంకల్పించడంతో కూడేరు మండల కేంద్రానికి చెందిన ఆమిద్యాల బోయ రాము దంపతులు సోమవారం రోజున ఉదయం 6 గంటలకు శ్రీ సంగమేశ్వర స్వామి పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆమిద్యాల రాము శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి 25116 రూపాయలను విరాళాన్ని ఆలయ సన్నిధిలో అర్చకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మహేష్ స్వామి విరాళాన్ని అందజేసిన దాత ఆమిద్యాల రాము దంపతులకు శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో బట్టల దుకాణదారులు ఎన్ .సుధాకర్ నాయుడు, కుమ్మర ఓబులప్ప, అంకే సంగప్ప, అంకే రమేష్ , మల్లికార్జున నాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఏప్రిల్ నెలలో జరుగు శ్రీ సంగమేశ్వర బ్రహ్మోత్సవాలకు సమయం తక్కువ ఉన్నందున విరాళాలు అందజేయుదాతలు ఈనెల ఆఖరిలోగా రథ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించవలసిందిగా గ్రామ పెద్దలు తెలియజేశారు.

# భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా శ్రీ గుండు నాగప్ప స్వామి



కూడేరు, మార్చి 18 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కొర్రకోడు చోళసముద్రం గ్రామాల మధ్యన వెలసినటువంటి అతి పురాతన శ్రీ నాగదేవత , (శ్రీ గుండు నాగప్ప స్వామి) భక్తుల కోర్కెలు తీర్చి కొంగుబంగారంగా వెలిశారు. శ్రీ గుండు నాగప్ప స్వామి వారికి శ్రీ నాగ దేవతకు ఆలయ పూజారులు మంగళవారం రోజున విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీ నాగదేవతలు దర్శించుకున్నారు. పురాతన కాలం నుండి భక్తుల కోరిక మేరకు ప్రతి ఆదివారం రోజున భక్తులు స్వామి సన్నిధికి చేరుకుని ఆలయం చుట్టూ భక్తిశ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తే అనుకున్న కోరికలు తీరి, కష్టాలు తొలగిపోతాయని భక్తుల యొక్క ప్రగాఢ నమ్మకం, సుదూర ప్రాంతాల నుంచి అలాగే చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రతి ఆదివారం రోజున భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తెచ్చుకుంటూ ఉంటారు. శ్రీ నాగ దేవత ప్రతి ఆదివారం విశేష పూజలు అందుకుంటూ ఉంటారు. స్థానిక పెద్దలు ఆనవాయితీగా ప్రతి ఏటా నాగల చవితి ఉత్సవాలకు వైభవంగా నిర్వహిస్తూ ఉంటారు. అదేవిధంగా వివాహం కాని వారు నాగదోషం ఉన్నవారు. సంతానం లేని వారు. శ్రీ నాగదేవత చుట్టూ ఒక వారం రోజులు పాటు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల నిర్వహించి నాగదేవత చుట్టూ ప్రదక్షిణాలు చేసిన ఎడల అనుకున్న కోరికలను నెరవేరుతాయి. కష్టాలు తొలగిపోతాయని భక్తులు యొక్క నమ్మకం, ప్రతి ఆదివారం ఆలయ సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# వాల్మీకి, బోయలను ఎస్టీ ల్లో చేర్చండి



అమరావతి, మార్చి18 (అనంత ప్రభ)
రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన వాల్మీకి, బోయలను షెడ్యూల్ తెగల్లో చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వాల్మీకి సామాజికవర్గ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ల బృందం విన్నవించింది. భావితరాల భవిషత్ ను దృష్టిలో ఉంచుకొని కేంద్రానికి త్వరగా సానుకూల నివేదిక అందించాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, పార్థసారథి, ఎమ్మెల్సీ బి టి నాయుడులు మంగళవారం అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబరులో ఆయనకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోని వాల్మీకి, బోయలు సామాజికంగా, ఆర్థికంగా చాలా వెనుకపడ్డారని గుర్తు చేశారు. ఆరు దశాబ్దాలకు పైగా తమ న్యాయమైన సమస్యకు పరిష్కారం లభించలేదని తెలియచేశారు. ఎన్డీయే కూటమి బలపర్చుతున్న ప్రభుత్వమే కేంద్రంలోనూ అధికారంలో ఉన్నందున మీ మీదే సామాజికవర్గ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని చంద్రబాబుకు వివరించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలోనే ఈ అంశంపై రాష్ట్ర శాసనసభ, శాసన మండలిలో సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాల్మీకి బోయలను ఎస్టీ.లుగా గుర్తించాలని ఏకగ్రీవ తీర్మానాన్ని కేంద్రానికి పంపామని గుర్తు చేశారు. ప్రొఫెసర్ సత్యపాల్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీని నియమించారని వివరించారు. సదరు కమిటీ సిఫార్సు మేరకు మీ ఆధ్వర్యంలో 2017లో కేంద్రానికి సానుకూల నివేదిక పంపిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ నివేదికలో ప్రత్యేకంగా ఆరు అంశాలపై మాత్రం వివరణ కోరుతూ కేంద్ర జనగణన విభాగం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ రాష్ట్రానికి లేఖ పంపారని పేర్కొన్నారు. తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం కావాలనే ఈ అంశాన్ని వివాదంలోకి లాగి విభజన రాజకీయాల చిచ్చు రేపిందని తెలిపారు. కేవలం రాయలసీమ ప్రాంతానికి చెందిన బోయ, వాల్మీకులనే ఎస్టీ జాబితాలో చేర్చాలని నివేదించడంతో ప్రాంతాల మధ్య గొడవలు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూశారన్నారు.

ఆంధ్రకు పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో వాల్మీకి, బోయలను ఎస్టీలుగా గుర్తించారన్నారు. బంధుత్వాలు, ఆచారాలతో పాటు సామాజికంగా, ఆర్థికంగా ఒకే విధమైన ప్రమాణాలతో జీవిస్తున్న వారిని ఆ రాష్ట్రం ఎస్టీలుగా గుర్తించగా, మన రాష్ట్రంలో మాత్రం సమస్య పరిష్కారంకాలేదని తెలిపారు.

గతంలో ఇలాంటి అనేక వివాదాలు తలెత్తినప్పటికి 2017లో ముఖ్యమంత్రి గా మీరు అందరికి న్యాయం జరగాలని లక్ష్యంతో ఎస్టీల్లో చేర్చాలనే రాష్ట్ర కేబినెట్ ద్వారా సిఫార్సు చేయించారని గుర్తు చేశారు. అదే అభిప్రాయానికి మన ప్రభుత్వం కట్టుబడిందనే విషయాన్ని గుర్తుచేస్తూ మరో సారి పునరుద్ధరణ నివేదిక కేంద్రానికి పంపాలని అభ్యర్థించారు. రాష్ట్రంలోని వాల్మీకి, బోయలు మీపై పెట్టుకొన్న నమ్మకాన్ని, విశ్వాసానికి సానుకూల స్పందన ఆశిస్తున్నామని విజ్ఞప్తి చేశారు. కేంద్రం కోరిన ఆరు అంశాలపై త్వరగా సమగ్ర సానుకూల నివేదిక పంపాలని కోరారు. అలాగే ప్రస్తుతం కేంద్రంలో కూటమి ప్రభుత్వంలో మీకున్న పలుకుబడితో తమ సమస్య త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని కోరారు.

# వెంకటం పల్లి కెనరా బ్యాంకు భవనము రిన్నోవేషన్ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమం



శింగనమల, మార్చి18 (అనంత ప్రభ)
వెంకటం పల్లి కెనరా బ్యాంకు భవనము రిన్నోవేషన్ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి తిరుపతి సర్కిల్ ఆఫీస్ జనరల్ మేనేజర్ శ్రీ ఐ పాండురంగ మిత్యంతయ్య మరియు అనంతపురం రీజనల్ ఆఫీసు నుండి రీజనల్ మేనేజర్ శ్రీ లారెన్స్ అలాగే డి ఎం యాదయ్య అలాగే వెంకటం పల్లి శాఖ బ్రాంచ్ మేనేజర్ శ్రీ డి రాజేంద్రప్రసాద్ మరియు బ్రాంచ్ సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ సుధీర్ కుమార్ అసిస్టెంట్ మేనేజర్ మాధవి లత, నాగేంద్ర గుప్తా, శ్రీ లక్ష్మి, గౌసియా బేగం, కే హరినాథ్, నరసింహ మరియు బిజినెస్ కరస్పాండెంట్స్ రామ్మోహన్ రెడ్డి శామీర్ పార్థసారథి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కెనరా బ్యాంక్ జిఎం సారు ఖాతాదారులను ఉద్దేశించి ఖాతాదారులందరూ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోగలరని అలాగే చేసుకోవాలని కోరడం జరిగింది కొంతమంది ముఖ్య ఖాతాదారులను సన్మానించడం జరిగింది

# సిరి ధాన్యాలతో ఆరోగ్యం కర పత్రికలు విడుదల



ఉరవకొండ, మార్చి18 (అనంత ప్రభ)
ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆర్యులు అన్నారు. సిరి ధాన్యాలతో ఆరోగ్యం కార్యక్రమం ఈనెల 23న పద్మశ్రీ అవార్డు గ్రహీత
ఈ రోజు మ.12.30 డాక్టర్ ఖాదర్ వలీ నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను మంగళవారం విడుదల చేశారు. డాక్టర్ కరి బసవ రాజేంద్ర స్వామి చేతుల మీదుగా విడుదల చేశారు.
ఆరోగ్య ప్రియులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయుర్ సంస్థ నిర్వాహకులు తాటికొండ వెంకట్ పిలుపునిచ్చారు

# రూ 29,10,920లు శ్రీ లక్ష్మీ నరసింహుడి హుండీ ఆదాయం



ఉరవకొండ, మార్చి18 (అనంత ప్రభ)
లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో మంగళవారం హుండీ లెక్కించారు. హుండీ ఆదాయం రూ. 29,10,920 లు ఒనగూరినట్లు అధికారులు తెలిపారు
జిల్లా దేవాదాయ శాఖ అధికారి అదిశేషు నాయుడు పర్యవేక్షణలో హుండీలను తెరచి లెక్కింపు చేయడం,జరిగింది. ఈ కార్యక్రమం లో గుంతకల్లు హనుమాన్ సేవాసంస్థ సభ్యులు, బళ్ళారి వీరభద్ర సేవా సమితి సభ్యులు ఉరవకొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది, కెనరా బ్యాంకు ఉరవకొండ , వారి సిబ్బంది పాల్గొన్నారు.


# ప్రశ్నార్థకంగా మారిన రాయలసీమ ఎత్తిపోతల పథకం

ఉరవకొండ, మార్చి18 (అనంత ప్రభ)
రాయలసీమ ఎత్తిపోతల పథకం ప్రశ్నార్థకంగా మారింది అంటూ రైతులు రైతు సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.
రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కి సీఎంగా వైయస్ జగన్ శ్రీకారం చుడితే, చంద్రబాబు సమాధి కడుతున్నారని వైయస్ఆర్సీపీ వై.రాజశేఖర్ రెడ్డి మండిపడ్డారు. గుంతకల్ పట్టణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సీమ రైతుల కన్నీటి కష్టాలకు చంద్రబాబు స్వార్థ రాజకీయ ప్రయోజనాలే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటి పంపకాల వ్యవహారంలో ఏపీకి కళ్ళముందే అన్యాయం జరుగుతున్నా కూడా తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని అసమర్థుడు చంద్రబాబని ధ్వజమెత్తారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

చంద్రబాబు ఎప్పుడు సీఎంగా తీసుకుంటున్న నిర్ణయాలు రాయలసీమ రైతుల పాలిట శాపంగా మారుతున్నాయి. వైయస్ జగన్ సీఎంగా ఉండగా రాయలసీమతో పాటు నెల్లూరు ప్రకాశం జిల్లాలకు సాగునీరు, తాగు నీరు అందించాలనే ఆలోచనతో రాయలసీమ ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేశారు. నేడు చంద్రబాబు దానిని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. రాయలసీమ రైతులపై కక్ష తీర్చుకునేలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు తాను రాయలసీమ నుంచి వచ్చానని, 15 ఏళ్లు సీఎంగా చేశానని చెప్పుకోవడమే తప్ప, సీమ రైతాంగానికి మేలు చేసే చర్య ఒక్కటీ కూడా చేపట్టలేదు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండి కూడా రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు ప్రయత్నించడం లేదు.

– రాయలసీమ ఎత్తిపోతలను అడ్డుకునేందుకు అడుగడుగునా కుట్రలు

రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో వైయస్ జగన్కి మంచిపేరొస్తుందనే ఈర్ష్యాద్వేషాలతో చంద్రబాబు రగిలిపోతున్నారు. పోలవరం, ఆల్మట్టి, ప్రాజెక్టుల విషయంలోనూ ఇలాగే రాజీ పడి రాష్ట్ర రైతాంగానికి తీరని అన్యాయం చేశాడు. హక్కుగా దక్కిన నీటిని వాడుకోవడానికే తెలంగాణ తరహాలోనే శ్రీశైలంలో 800 అడుగుల నుంచి రోజుకు 3 టీఎంసీల చొప్పున పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దిగువన కుడి ప్రధాన కాలువలోకి ఎత్తిపోసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రూ.3,825 కోట్ల వ్యయంతో 2020 మే 5న రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టును నిర్మించేందుకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తద్వారా చెన్నైకి 15 టీఎంసీలు సరఫరా చేయడం, ప్రాజెక్టుల కింద 9.6 లక్షల ఎకరాలకు సాగునీరందించాలన్నది లక్ష్యం. ఈ నేపథ్యంలో రాయలసీమ ఎత్తిపోతల పథకంను అడ్డుకునేందుకు చంద్రబాబు అడుగుడుగునా కుట్రలకు పాల్పడ్డాడు. ఎన్జీటీ (చెన్నై) బెంచ్లో తెలంగాణ ప్రాంతంలోని రైతులతో టీడీపీ నేతలు అప్పట్లో రిట్ పిటిషన్ దాఖలు చేయించారు. దీనిపై విచారించిన ఎన్జీటీ పర్యావరణ అనుమతి తీసుకుని, ఎత్తిపోతల పనులు చేపట్టాలంటూ 2020 అక్టోబర్ 29న ఆదేశించింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు అవసరాలను సరిగ్గా వివరించక పోవడం, మొదటి నుంచి ప్రాజెక్ట్పై వ్యతిరేకతతో ఉన్న చంద్రబాబు నిర్లక్ష్య వైఖరి ఫలితంగా పనులు నిలిపివేయడంతో పాటు అక్కడి పరిస్థితిని పూర్వ స్థితికి తేవాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ గతనెల 27న ఆదేశించింది.



– ప్రశ్నార్థకంగా మారిన రాయలసీమ ఎత్తిపోతల పథకం

10 నెలల చంద్రబాబు పాలనలో రాయలసీమ ఎత్తిపోతల పథకం భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిపోయింది. మనకు హక్కుగా కేటాయించిన 44 వేల క్యూసెక్కుల నీటిని వాడుకుంటున్నామని ఈఏసీ ఎదుట సమర్థంగా వాదనలు చేయలేక ప్రభుత్వం చేతులెత్తేసింది. శ్రీశైలం ప్రాజెక్టు నీటి మట్టం 798 అడుగుల్లోనే తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి పేరుతో నీటిని తోడేస్తోంది. 800 అడుగులకు చేరగానే సాగుకు నీటిని విడుదల చేసుకుంటున్నారు. అయినా కూడా చంద్రబాబు ప్రభుత్వం దీనిపై ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా చోద్యం చూస్తూ కూర్చుంది. రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచే ఏపీ వాటాకు దక్కాల్సిన నీటిని కూడా తెలంగాణకు యథేచ్ఛగా వినియోగంచుకుంటూ వస్తోంది. ప్రారంభంలోనే దీనిని అడ్డుకునేందుకు ఆనాటి చంద్రబాబు సర్కార్ గట్టిగా ప్రయత్నించి ఉంటే నేడు ఇటువంటి దుస్థితి ఏర్పడేది కాదు. చంద్రబాబు చేతకానితనం వల్ల శ్రీశైలంలో 880 అడుగుల గరిష్టస్థాయికి నీటిమట్టం చేరితే తప్ప పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీకి 44 వేల క్యూసెక్కుల నీటిని తరలించలేని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర రైతుల సాగునీటి అవసరాలపై ఏనాడైనా చంద్రబాబు దృష్టిసారించి ఉంటే కరువుసీమకు సాగునీరు ఎంత విలువైందో అర్థమయ్యేది.

– హక్కుగా లభించే నీటి కోసమే రాయలసీమ ఎత్తిపోతలు

శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి న్యాయంగా ఏపీకి హక్కుగా వాడుకునే నీటి కోసమే ఆనాడు వైయస్ జగన్ సర్కార్ రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టింది. చంద్రబాబు ప్రభుత్వం కూడా ఆ మేరకు మా వాటా నీటిని హక్కుగా వాడుకుంటామని, పర్యావరణ అనుమతులు వచ్చేలోపు ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తామని గట్టిగా వాదించి ఉంటే మనకు తీర్పు అనుకూలంగా వచ్చి ఉండేది. కానీ ప్రాజెక్టు పూర్తయితే ఎక్కడ వైయస్ జగన్కి పేరొస్తుందోననే కుట్రతో చంద్రబాబు రైతుల జీవితాలను పణంగా పెట్టారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులను కొనసాగించింది. 2014-19 మధ్య ఓటుకు కోట్లు కేసులో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు వారికి సాగిలాపడిపోయి కృష్ణా జలాలకు సంబంధించి రాష్ట్ర హక్కులను హరిస్తున్నా కిమ్మనకుండా ఉండిపోయాడు. కేసు నుంచి బయటపడేస్తే చాలన్నట్టు వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టాడు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా చెన్నైకి నీటిని సరఫరా చేయాలంటే తెలుగుగంగ ప్రధాన కాలువపై ఉన్న వెలిగోడు రిజర్వాయర్ (9.5 టీఎంసీలు), సోమశిల (17.33 టీఎంసీలు), కండలేరు (8.4 టీఎంసీలు) రిజర్వాయర్లలో మొత్తంగా కనీసం 35.23 టీఎంసీలు నిల్వ ఉండాలి. అప్పుడే చెన్నైకి 15 టీఎంసీలను సరఫరా చేయడానికి అవకాశం ఉంటుంది. దీనికి తోడు రాయలసీమలోని దుర్భిక్ష ప్రాంతాలకు తాగునీటి కోసం 8.6 టీఎంసీలు వెరసి 58.83 టీఎంసీలు శ్రీశైలం నుంచి తరలించాలని ప్రభుత్వానికి జల వనరుల శాఖ అధికారులు ప్రతిపాదించింది. ఆ మేరకు అధికారులు పనులు చేపట్టారు.
ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు రామరంగా రెడ్డి గోపాల్ రెడ్డి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు

AP 4PG 19 03 2025 WEDNESDAY qxp_Layout 1 18-03-2025 09:52 PM Page 3









## మలబద్ధకంతో ముప్పుతిప్పలు పడుతున్నారా? ఈ ఆయుర్వేద చిట్కాలు పాటించండి

### త్రిఫల చూర్ణం

మలబద్ధకం నుంచి ఉపశమనాన్ని కలిగించే అత్యంత ప్రభావవంతమైన ఆయుర్వేద నివారణల్లో త్రిఫల చూర్ణం ఒకటి. వేడి నీటిలో దీన్ని కలుపుకుని త్రిఫల టీని తయారుచేసుకోవచ్చు. అర టీ స్పూన్ ధనియాలు, పావు టీ స్పూన్ యాలకులు పొడి చేసుకుని త్రిఫల చూర్ణంతో పాటు ఒక గ్లాసు నీటిలో కలుపుకుని తాగొచ్చు. పేగు కదలికలు బాగుండేలా చేస్తుంది.

వేయించిన సోంపు గింజలు

ఒక గ్లాసు గోరు వెచ్చని నీటిలో ఒక టీ స్పూన్ వేయించిన లేదా పొడి చేసిన సోంపు గింజలు కలపాలి. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. గ్యాస్ట్రిక్ ఎంజైమ్ లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది.

### బేల్ పండు గుజ్జు

వెలగక్కాయని బేల్ పండు అని కూడా పిలుస్తారు. ఇది మలబద్ధకం సమస్యని నివారిస్తుంది. సాయంత్రం భోజనానికి ముందు అరకప్పు బేల్ పండు గుజ్జు, ఒక టీ స్పూన్ బెల్లం కలిపి తినాలి. బేల్ రసంలో కొద్దిగా చింతపండు నీళ్ళు, బెల్లం కలిపి షర్బత్ లాగా చేసుకుని తీసుకోవచ్చు. దయాబెటిక్ బాధితులైతే ఈ పండు తినే ముందు వైద్యుని సలహా తీసుకోవాలి. ఇది ఎక్కువ మోతాదులో తీసుకోకూడదు. ఎందుకంటే కడుపుని మరింత ఇబ్బంది పెడుతుంది.

## డయాబెటిస్ ఉన్నవారు పరగడుపున ఖాళీ పొట్టతో తినాల్సిన ఫుడ్స్ ఇవే




రోజంతా శరీరం ఉత్తేజంగా పని చేయాలంటే పరగడుపున తినే ఆహారం ముఖ్య పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు అల్పాహారం విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి. వారు పొట్ట నిండడమే కాదు, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలో నెమ్మదిగా విడుదల చేసే ఆహారాలను ఎంపిక చేసుకోవాలి. అల్పాహారంలో షుగర్ స్థాయిలను అధికంగా చేసే ఫుడ్ ను తింటే రోజంతా ఇబ్బంది పడాల్సి వస్తుంది. మధుమేహం ఉన్నవారు ఉదయానే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను అధికంగా కలిగి ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే మన కాలేయం అదనపు గ్లూకోజ్‌ని ఉత్పత్తి చేస్తుంది. మీకు దాహంగా అనిపించినా, అతిగా మూత్ర విసర్జన చేసినా, ఉదయాన్నే చూపు మందగించినట్టు అనిపించినా... మీ రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉన్నట్టు లెక్క. కాబట్టి ఆహార పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. పరగడుపునే తినాల్సిన సూపర్ ఫుడ్స్ ఇవే.

1. ఉదయాన పరగడుపున ఒక స్పూను ఆవు నెయ్యిలో చిటికెడు పసుపు పొడి కలుపుకొని తినేయాలి. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెరగకుండా రోజంతా కాపాడడంలో ముందుంటుంది. అలాగే తీపి పదార్థాలు తినాలన్న కోరికలను కూడా నియంత్రిస్తుంది. నెయ్యి పొట్ట నిండిన భావనను పెంచితే, పసుపు శరీరంలో ఇన్ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది.

2. ఒక టేబుల్ స్పూన్ ఆపిల్ సిడర్ వెనిగర్ తాగిన మంచిదే. లేదా ఒక స్పూన్ ఉసిరి రసం తాగిన ఉత్తమమే. ఇది లేకుంటే గ్లాసు నీటిలో నిమ్మరసం కలిపి పరగడుపున తాగేయండి. ఈ ద్రావకాలు శరీరంపై ఆల్కలైజింగ్ ప్రభావాన్ని చూపిస్తాయి. శరీరాన్ని ఆల్కలీన్‌గా ఉంచడానికి ఈ ద్రవ పదార్థాలను ఎంచుకోవచ్చు.

3. దాల్చిన చెక్క వల్ల మధుమేహాలుకు ఎంతో ఉపయోగం. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే ఒక మసాలా. రోజంతా రక్తంలో చక్కెర స్థాయిలు నిర్వహించడానికి ఇది ఎంతో సహాయపడుతుంది. దాల్చిన చెక్కతో టీ చేసుకుని తాగితే మంచిది.

4. మెంతి నీరు మధుమేహలకు నిజంగానే సూపర్ ఫుడ్. దీన్ని తీసుకోవడం వల్ల శరీరం కార్బోహైడ్రేట్లను శోషించుకోకుండా కాపాడుతుంది. ఒక టీ స్పూన్ మెంతి గింజలను రాత్రంతా నానబెట్టి ఉదయం లేచాక ఆ నీటిని తాగేయాలి. ఆ గింజలను కూడా నమిలి మింగేయాలి. ఇలా నెల రోజులు చేస్తే చాలు పూర్తిగా అదుపులోకి వచ్చేస్తుంది.

## వారానికోసారి బాడీ మసాజ్ చేయించుకుంటే ఈ సమస్యలన్నీ మాయం

మనదేశంలో బాడీ మసాజ్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. కానీ వాటికి వెళ్లే వారి సంఖ్య తక్కువే. కేవలం ధనవంతులు మాత్రమే బాడీ మసాజ్ సెంటర్లకు వెళుతూ ఉంటారు. బాడీ మసాజ్ అంత అవసరం లేదని అనుకుంటూ ఉంటారు చాలామంది. నిజానికి బాడీ మసాజ్ మన శరీరానికి చాలా అవసరం. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను కట్టడి చేస్తుంది. వారానికి ఒక్కసారి బాడీ మసాజ్ చేయించుకున్నా చాలు, ఎన్నో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.



%ఒత్తిడి

మసాజ్ చేయడం వల్ల శరీరంలోని కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు తగ్గుతాయి. ఈ కార్టిసోల్ హార్మోన్ వల్లే ఒత్తిడి అధికంగా అనిపిస్తుంది. మనకి ఏదైనా ఒత్తిడిగా అనిపించింది అంటే శరీరంలో కార్టిసోల్ హార్మోన్ ఉత్పత్తి అవుతోందని అర్థం. ఈ హార్మోన్స్ స్థాయిలను తగ్గించడం ద్వారా ఒత్తిడి, మానసిక ఆందోళనలను అదుపులో ఉంచవచ్చు. ఫలితంగా మనసు శరీరం, రిలాక్స్ గా ఉంటాయి.

కండరాల నొప్పి

బాడీ మసాజ్ చేయడం వల్ల శరీరం మొత్తం రక్తప్రసరణ సవ్యంగా జరుగుతుంది. శరీరానికి ఆనందాన్,ని ప్రశాంతతను అందించే ఎండార్ఫిన్ హార్మోను విడుదల చేయడానికి బాడీ మసాజ్ సహకరిస్తుంది. దీనివల్ల కండరాల ఒత్తిడి, నొప్పి తగ్గుతాయి. ఇది శారీరక ఆరోగ్యానికి మంచిది.

నిద్ర కోసం

నిద్రపోయే ముందు మసాజ్ చేయించుకుంటే ఎంతో ప్రశాంతంగా నిద్ర పడుతుంది. బాడీ మసాజ్ చేయించుకున్న వారికి నిద్ర నాణ్యత ఎక్కువ. శరీరం, మనసు రెండూ ప్రశాంతంగా ఉంటాయి. కనుక నిద్ర కూడా సంపూర్ణంగా పడుతుంది. ఆందోళన, ఒత్తిడి లాంటివి ఉండవు.

రోగనిరోధక శక్తికి

బాడీ మసాజ్ చేయడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇవి ఒత్తిడి హార్మోన్ ను తగ్గించడమే కాదు తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. తెల్ల రక్త కణాల సంఖ్య పెరగడం వల్ల మన రోగనిరోధక వ్యవస్థ సమర్థంగా పనిచేస్తుంది. తక్కువ అనారోగ్యాలకి గురవుతారు. అందుకే వారానికి ఒకసారైనా కచ్చితంగా మసాజ్ చేయించుకోవాలి.

అలసట తగ్గి...

బాడీ మసాజ్‌లు వారానికి రెండు లేదా మూడుసార్లు చేయించుకుంటే మానసికంగా అలసట తగ్గుతుంది. మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. దీనివల్ల ఆలోచనల్లో, నిర్ణయాల్లో స్పష్టత పెరుగుతుంది. దృష్టి మెరుగుపడుతుంది. ఉత్పాదకత, సృజనాత్మకత లాంటివి పెరుగుతాయి.

ఆపరేషన్ చేయించుకున్నాక శరీరం మొత్తం మళ్లీ సవ్యంగా రక్తప్రసరణ చేయడానికి బాడీ మసాజ్ ఉపయోగపడుతుంది. గాయాల వల్ల కలిగే నొప్పి నుంచి ఈ మసాజ్ ఉపశమనం లభిస్తుంది.

## డ్రైఫ్రూట్స్ చిక్కీ, ఇంట్లోనే ఇలా చక్కగా చేసేయండి

**కావాల్సిన పదార్థాలు, బాదం పప్పులు - పదిహేను**
**జీడిపప్పులు - పది, పిస్తా పప్పులు - పది**
**గుమ్మడి గింజలు - మూడు స్పూన్లు, ఎండు నల్ల ద్రాక్షలు - పది**
**నువ్వులు - నాలుగు స్పూన్లు, బెల్లం తురుము - ఒక కప్పు**
**నీళ్లు - సరిపడా, నెయ్యి - ఒక చెంచా**

కావాల్సిన పదార్థాలు

1. బాదం పప్పులు, జీడిపప్పులు, పిస్తాలు, ఎండు నల్లద్రాక్షలు సన్నగా తరుక్కోవాలి.
2. స్టవ్ మీద కళాయి పెట్టి డ్రై ఫ్రూట్స్‌ని వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి.
3. ఇప్పుడు అదే కళాయిలో ఒక చెంచా నెయ్యి వేయాలి. అందులో ఒక కప్పు బెల్లం, కాస్త నీరు వేసి బాగా కలుపుకోవాలి.
4. బెల్లం పాకం వచ్చేలా తయారయ్యాక అందులో ముందుగా వేయించిపెట్టుకున్న నట్స్ తో పాటూ, వేయించిన నువ్వులు, గుమ్మడి గింజలు కూడా వేసి బాగా కలపాలి.
5. ఒక పళ్లానికి అడుగున నెయ్యి రాసి అందులో ఈ మిశ్రమాన్ని పోయాలి.
6. కాస్త గోరువెచ్చగా ఉన్నప్పుడు ముక్కలుగా చాకుతో కోసి, ఎండాక ముక్కలు తీసి ఒక డబ్బాలోదాచుకోవాలి. అంతే పోషకాల చిక్కీ రెడీ అయినట్టే.

చలికాలంలో డ్రైఫ్రూట్స్ తినడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ కాలంలోనే రోగనిరోధక శక్తి తగ్గుతుంది. డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల ఆ శక్తి పెరుగుతుంది. ఈ సీజన్లో వచ్చే ఎన్నో అనారోగ్యాలకు ఇవి చెక్ పెడతాయి. ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ అధికంగా ఉంటాయి. శరీరంలో రక్తప్రసరణను, హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరుస్తాయి. వీటిలో ఫ్లేవనాయిడ్స్, యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. ఫ్రీరాడికల్స్ తో పోరడతాయి.



## మిగిలిన ఉప్మాతో టేస్టీగా బోండాలు, పిల్లలకు నచ్చేస్తాయి

ఇంట్లో ఉప్మా చేస్తే చాలా వరకు మిగిలిపోతుంది. కారణం ఎక్కువమందికి నచ్చకపోవడమే.అలా ఉప్మా మిగిలిపోయినప్పుడు పడేయకుండా బోండాలు చేసుకుని తింటే బావుంటాయి. పిల్లలకు ఇవి బాగా నచ్చుతాయి. ఉప్మా తినని పిల్లలకు ఇలా బోండాలు చేసి పెడితే తినేస్తారు. ఆలూ బోండాలాగే ఉప్మా బోండాలు కూడా చాలా రుచిగా వస్తాయి.

**కావాల్సిన పదార్థాలు**
**వండిన ఉప్మా - రెండు కప్పులు**
**బియ్యప్పిండి - రెండు స్పూన్లు**
**కారం - అర టీస్పూను**
**వాము - అర టీస్పూను**
**బేకింగ్ సోడా - పావు టీస్పూను**
**శెనగపిండి - ఒక కప్పు**
**నీళ్లు - తగినన్ని**
**ఉప్పు - రుచికి సరిపడా**
**నూనె - వేయిండానికి సరిపడా**
**కొత్తిమీర తరుగు - రెండు స్పూన్లు**

తయారీ ఇలా

1. ఉప్మా మీకు నచ్చిన విధంగా వండుకోవాలి. చల్లారాక వాటిని ఉండలుగా చుట్టుకోవాలి.
2. ఇప్పుడు ఒక గిన్నెలో శెనగపిండి, బేకింగ్ సోడా, బియ్యప్పిండి, వాము, కారం, ఉప్పు వేసుకుని బాగా కలపాలి.
3. కొంచెం కొంచెం నీళ్లు కలుపుకుని ఉండలు కట్టకుండా కలపాలి. బోండాలు వేసుకోవడానికి వీలుగా చిక్కగా కలుపుకోవాలి.
4. కొత్తిమీర తరుగు కూడా వేసి బాగా కలపాలి.
5. స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి.
6. నూనె వేడెక్కాక రుబ్బులో ముంచుకున్న ఉప్మా ఉండల్ని తీసి నూనెలో వేసి వేయించాలి.
7. ఇవి వేడిగా ఉన్నప్పుడు తింటే మంచి రుచిగా ఉంటాయి.

ఉప్మా అనే పదం ఉప్పు, మావు అనే రెండు తమిళ పదాల నుంచి పుట్టింది. అదే తెలుగు ఉప్మాగా మారింది. ఉప్మాను కొంతమంది బొంబాయి రవ్వతో చేస్తే, మరికొందరు గోధుమ నూకతో చేస్తారు. ఉప్మా తినడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. ఇది తినడం వల్ల చాలా త్వరగా జీర్ణం కాదు. పొట్ట నిండుగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఉప్మా మంచి ఎంపిక.

AP 4PG 19 03 2025 WEDNESDAY qxp_Layout 1 18-03-2025 09:52 PM Page 4



# అప్పుడు కొడుకు.. ఇపుడు నాన్నతో.. పూజా హెగ్డే రొమాన్స్



గత కొన్నేళ్ల క్రితం తెలుగు సినిమా దగ్గర పరిచయమైన యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్స్ లో నటి పూజా హెగ్డే కూడా ఒక ఆమె అయితే పూజా హెగ్డే పరిచయమైన మొదటి రెండు మూడు సినిమాలు తోనే మంచి ఫ్యామిలీ తెచ్చుకున్న సంగతి అందరికీ తెలిసిందే. కాగా అక్కడ నుంచి స్టార్ హీరోయిన్గా మారడానికి కూడా ఎంతో సమయాన్ని పూజా హెగ్డే తీసుకోలేదు.

ఎలా ఒక్క తెలుగులోనే కాకుండా తమిళ్ హిందీ సినిమాల్లో కూడా పూజ హెగ్డే అద్భుతంగా రాణించింది కానీ కొన్ని నెలల తర్వాత పూజ హెగ్డే డబుల్ ఫాల్ స్టార్ట్ అవడం జరిగింది. ఇలా కెరీర్ గ్రాఫ్ పడిపోతున్న సమయంలో తనకి చాలా అవకాశాలు వచ్చినవి కూడా వెనక్కి వెళ్ళిపోయాయి పైగా ఆల్రెడీ చేసిన సినిమాలు కూడా ఒకదాని తర్వాత ఒకటి ఫ్లాప్ అవడంతో పూజ హెగ్డే పై గోల్డెన్ లోకి ట్యాగ్ నుంచి ఐరన్ లెగ్ అనే ట్యాగ్ రావడానికి ఎక్కువ సమయం పట్టలేదు.

అయితే పూజా హెగ్డే హీరోయిన్ గా మాత్రమే పలు సినిమాలు చేస్తుండటమే కాకుండా తనకి కలిసొచ్చిన ఐటెం సాంగ్స్ కూడా తాను చేసింది. కాగా సినిమాల్లో కొన్ని ఇంట్రెస్టింగ్ పరిస్థితులే కనిపిస్తాయి. మెయిన్ గా కొందరు హీరోయిన్స్ రెండు తరాల నటులతో కూడా నటిస్తారు. మరి ఇలా తెలుగులో చాలా మంది హీరోయిన్ ఒకపక్క యంగ్ హీరోస్ అలాగే వారి తండ్రులతో కూడాస్ సినిమాల్లో రొమాన్స్ చేసినవారు లేకపోలేరు.

ఒకప్పుడు ఇవి కొంచెం ఎబ్బెట్టుగా అనిపించేవి కానీ ఇపుడు మాత్రం ఇలాంటివి ఏవి లేవు. కాగా ఇపుడు ఇలానే పూజా హెగ్డే ఒకప్పుడు కొడుకులు ఇపుడు వాళ్ళ నాన్నతో రొమాన్స్ చేసేందుకు సిద్ధం అయ్యినట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. కాగా ఇపుడు పూజా హెగ్డే అక్కినేని హీరోస్ లో తన ఎంట్రీ ఇవ్వడమే అక్కినేని నాగ చైతన్యతో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఈ సినిమా తర్వాత అఖిల్ తో కూడా మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ అనే సినిమా చేసి అందులోని ఇద్దరితో రొమాన్స్ చేసింది. ఇక ఇపుడు ఫైనల్ గా వీరి నాన్న అక్కినేని నాగార్జునతో ఆమె రొమాన్స్ చేయనున్నట్టుగా ఇపుడు రూమర్స్ వినిపిస్తున్నాయి. రీసెంట్ గానే తమిళ భారీ చిత్రం కూలీ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో ఆమె ఉన్నట్టుగా స్పెషల్ అనౌన్సమెంట్ ని అందించారు.

అయితే ఇందులో ఈమె రజినీతో రొమాన్స్ చేస్తారు అని అనుకున్నారు కానీ ఇది రజినీకాంత్ తో కాదు కింగ్ నాగార్జున సరసన ఆమె కనిపిస్తుంది అని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇలా పూజా హెగ్డే అటు కొడుకులు నాగ చైతన్య, అఖిల్ తో పాటుగా ఇపుడు వాళ్ళ నాన్న నాగార్జునతో కూడా రొమాన్స్ చేయనుంది అని చెప్పాలి. కాగా లాస్ట్ టైం అయితే మెగా కుటుంబంపు హీరోస్ లో రామ్ చరణ్, అల్లు అర్జున్ తో నటించిన యంగ్ హీరోయిన్స్ కాజల్ అగర్వాల్, తమన్నాలు మెగాస్టార్ చిరంజీవి సరసన నటించారు. ఇపుడు మళ్ళీ పూజా హెగ్డే నుంచి ఈ ఫీట్ కనిపిస్తుంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచిది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# యువ హీరోయిన్ బంగారం స్మగ్లింగ్.. ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేసిన పోలీసులు





సినీ ఇండస్ట్రీలో యంగ్ బ్యూటీలు తమ కెరీర్ ను ఎలా చక్కదిద్దుకోవాలని ఆలోచిస్తున్న సంగతి తెలిసిందే. అసలే ఇండస్ట్రీలో హిట్ పడకపోతే హీరోయిన్ల పరిస్థితి ఎలా ఉంటుందో తెలిసిందే. దాని కోసం హీరోయిన్లు ఎంతో క్రమశిక్షణగా, ఫుల్ ఫోకస్ తో అవకాశాల కోసం ఎదురుచూస్తుంటారు. ఎంత సమయం పడినా పక్కదార్లు మాత్రం తొక్కబోరు. కానీ తాజాగా మాత్రం ఓ హీరోయిన్ ఓవైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు అక్రమ రావాణాకు పాల్పడింది. గుర్తించిన పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని ఆమెపై సాక్ష్యాధారాలతో కేసు కూడా నమోదు చేశారు. ఇప్పుడామె వార్త ఫిల్మ్ ఇండస్ట్రీలో సంచనలంగా మారింది.

కన్నడ నటి రన్యా రావు తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం లేదు. కానీ కన్నడిగులకు మాత్రం ఈ ముద్దుగుమ్మ సుపరిచతమే. కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ సరసన 'మానిక్య' అనే చిత్రంలో నటించింది. ఈ మూవీ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన 'మిర్చి'కి రీమేక్ గా తెరకెక్కింది. కన్నడలోనూ సూపర్ హిట్ చిత్రంగా నిలిచింది.

అలాగే రన్యా రావుకు కూడా నటిగా మంచి గుర్తింపు దక్కింది. ఆ తర్వాత 'వాగ్', 'పటాకి' వంటి చాత్రల్లో మెరిసింది. ప్రస్తుతం కొన్నాళ్లుగా ఇండస్ట్రీకి మాత్రం దూరంగా ఉంటోందీ ముద్దుగుమ్మ. దాదాపు ఎనిమిదేళ్లుగా ఎలాంటి ఆఫర్లు రావడం లేదు.

సోషల్ మీడియాలో యాక్టివ్ గానే ఉండే రన్యా రావు తాజాగా మాత్రం పోలీసులకు పట్టుబడి షాక్ ఇచ్చింది. ఏకంగా దొంగ రవాణా చేస్తూ ఎయిర్ పోర్ట్ లో పబ్లిక్ గా పోలీసుల చేతికి చిక్కింది. తాజాగా ఆమెపై కేసు నమోదైంది. ఆ వివరాల్లోకి వెళ్తే.. కన్నడ నటి రన్యా రావును బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేశారు. 14.2 కిలోల గోల్డ్ ను దుబాయ్ నుంచి అక్రమ రవాణా చేసిందన్న ఆరోపణ మేరకు పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా ఆమెను నిందను కన్ఫమ్ చేశారు. దాని విలువ రూ.12.56 కోట్ల పైగా ఉంటుందని పోలీసు అధికారులు చెబుతున్నారు. ఇక రన్యా రావు ఐపీఎస్ ఆఫీసర్ రామచంద్ర రావు స్టెప్ డాటర్ కావడం గమనార్హం.

దుబాయ్ ఎమిరేట్స్ నుంచి దొంగ రవాణాకు పాల్పడిన ఆమెను సోమవారం రాత్రే అదుపులోకి తీసుకున్నామని పోలీసు అధికారులు తెలుపుతున్నారు. కోర్టులో హాజరు పర్చగా.. ఆమెకు 14 రోజుల జ్యూడిషియల్ కస్టడీకి అనుమతించిందని తెలిపారు. ఆమె తరుచూ ఇంటర్నేషనల్ ట్రిప్స్ కు వెళ్తుండట ఎయిర్ పోర్టు సర్వేలైన్స్ లో రికార్డు అవుతూనే ఉందని, పోలీసులు గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. కేవలం 15 రోజుల్లోనే ఆమె నాలుగు సార్లు దుబాయ్ కి వెళ్లడంతో ఏదో చట్టవ్యతిరేక కార్యకాలాపాలకు పాల్పడుతున్నదని ఆమెపై అనుమానం వ్యక్తమైందన్నారు.

ఆమె టాప్ జాకెట్ లో, దుస్తుల్లో గోల్డ్ బార్స్ ను దాచి ఉంచిందని, పోలీసులు వాటిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఆమెపై 1962 యాక్ట్ కింద కస్టమ్స్ అధికారులు కేసు నమోదు చేశారు. 14 రోజుల జ్యూడీషియల్ కస్టడీ తర్వాత రన్యా రావుపై మరిన్ని చర్యలు తీసుకోనున్నారు. ముమ్మందు మరిన్ని విషయాలను వెల్లడించనున్నారు.

# ఛావా ఫస్ట్ రివ్యూ.. రష్మిక మందన్న ఫెర్ఫార్మెన్స్ ఎలా ఉందంటే?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, మోస్ట్ టాలెంటెడ్ హీరో వికీ కౌశల్ జంటగా రూపొందిన చిత్రం ఛావా. మరాఠా కింగ్ చత్రపతి సంభాజీ మహారాజ్ జీవితంలో జరిగిన కీలక సంఘటనల ఆధారంగా రూపొంది ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్నది. ఈ క్రమంలో ఈ సినిమాపై ప్రముఖ క్రిటిక్ తనదైన శైలిలో రివ్యూ అందించారు. ఈ సినిమాపై సినీ విమర్శకుడు విశ్లేషణ ఏందనే వివరాల్లోకి వెళితే..

ఛావా సినిమా విషయానికి వస్తే.. శివాజీ సాంత్ రచించిన మరాఠీ నవల ఛావా ఆధారంగా తెరకెక్కింది. ఈ సినిమాను దినేష్ విజన్ నిర్మాణ సారథ్యంలో మడోక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో ఛత్రపతి సంభాజీ మహారాజ్‌గా వికీ కౌశల్, మహరాణి యేసుభాయ్‌గా రష్మిక మందన్న, ఔరంగజేబ్‌గా అక్షయ్ కుమార్,అశుతోష్ రాణా, దివ్య దత్తా, డయాన పెంటీ తదితరులు నటిస్తున్నారు.

చారిత్రాత్మక నేపథ్యంగా రూపొందిన ఛావా సినిమాను అత్యంత భారీగా నిర్మించారు. భారీ సెట్స్, పురాతన కాలం క్యాస్టూమ్స్‌ను డిజైన్ చేశారు. అలాగే టాప్ యాక్టర్లు, టెక్నీషియన్స్ పనిచేశారు. అలాగే దేశవ్యాప్తంగా ఈ సినిమాను క్రేజీగా ప్రమోట్ చేశారు. దాంతో ఈ సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయింది. ఈ సినిమాను సుమారుగా 130 కోట్ల రూపాయలతో నిర్మించినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

ఛావా చిత్రాన్ని దుబాయ్‌కు చెందిన క్రిటిక్ ఉమేర్ సంధూ సెన్సార్ ప్రీమియర్‌ను చూసి తన రివ్యూను అందించారు. రష్మిక నటించిన ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు అని షాకింగ్ కామెంట్ చేశాడు. ఈ మూవీ చాలా లౌడ్‌గా, ఇరిటేటింగ్‌గా ఉంది అని కామెంట్ చేశాడు. ఇంకా ఈ సినిమా అంతగా ఆకట్టుకొనేలా ఉండదనే విధంగా ట్వీట్లు చేస్తున్నాడు.

ఛావా సినిమాలో వికీ కౌశల్ పెర్ఫార్మెన్స్ డిజాస్టర్. రాజుల వేషంతో బాగా కనిపించడం లేదు. రష్మిక మందన్న ఈ సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్. హిస్టారికల్ స్క్రిప్టులో బూతులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. చరిత్రను వక్రీకరించి సినిమాను రూపొందించారు. ఓవరాల్‌గా ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు. వీఎఫ్ఎక్స్ వర్క్ నాసిరకంగా ఉంది అంటూ ఉమేర్ సంధూ తనదైన శైలిలో తన రివ్యూను పోస్టు చేశారు.

అయితే ఉమేర్ సంధూ ఇచ్చే రివ్యూలు అంచనాలకు దూరంగా ఉంటాయి. ఎక్కువగా కొందరిని టార్గెట్ చేసి రివ్యూ ఇస్తారనే వాదన సోషల్ మీడియాలో ఉంది. ఈ క్రమంలో ఛావాపై ఆయన ఇచ్చిన రివ్యూను జాగ్రత్తగా పరిశీలస్తున్నారు. ఈ మూవీ ఎలా ఉంటందనేది సినిమా రిలీజ్ తర్వాతే తెలుస్తుంది. థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఉన్న సినిమా అనే ఫీలింగ్‌ను ట్రైలర్లు, ప్రమోషనల్ కాంటెంట్ ద్వారా స్పష్టమైంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com